జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 5 | జనవరి | 2025 ◆ పేజీలు : 6



## గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు విస్తరింప చేయాలి

2లో...

రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ
- గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి
- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- వీడియో కాన్ఫరెన్స్లో ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు
# పటిష్ట చర్యలు

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 04 (ప్రజాజ్యోతి ):**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతం గా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడు తూ.. గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన

మిగతా 2లో...




## వామనావతారంలో
# రామయ్య దర్శనం

### కమనీయంగా సాగుతున్న అధ్యయనోత్సవాలు

**భద్రాచలం, జనవరి 4 (ప్రజాజ్యోతి ):**

బలిచక్రవర్తి గర్వమును అణచేందుకువెలిసి మూడు అడుగులను కోరి రాక్షస రాజుకు గర్వ భంగం చేసిన వామనావతారంలో శ్రీసీతారామ చంద్రస్వామి దర్శనమిచ్చారు. వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు ఐదో రోజుకు చేరగా, శనివారం స్వామివారిని వామన అవతారంలో భక్తులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. తొలుత గర్భగుడిలో సుప్రభాత సేవ, ఆరాధన తదితర పూజలు గావించారు. వేద పండితులు రెండు వందల పాశురముల ప్రంబంధాలను సమర్పించారు. వామనావతారంలో అలంకరించిన స్వామి వారికి బేడా మండపంలో పూజలు నిర్వహిం చి, ఆలయం నుంచి ఊరేగింపుగా మిథిలా స్టేడియానికి తీసుకొచ్చారు. ప్రత్యేక వేదికపై కొలువుదీ ర్చగా, భక్తులు దర్శించుకొని

మిగతా 2లో...





# పర్యాటకుల తాత్కాలిక విడిది గృహాల పనులు 90 శాతం పూర్తి

–ఏర్పాట్లను పరిశీలించిన ఐటీడీఏ పీవో రాహుల్

**భద్రాచలం, జనవరి 4 (ప్రజాజ్యోతి ):**

ముక్కోటి ఏర్పాట్లలో భాగంగా భద్రాచలం కరకట్ట గోదావరి ప్రాంతంలో పర్యాటకుల కోసం నిర్మాణం చేపడుతున్న తాత్కాలిక విడిది గృహాల ఏర్పాట్లు 90శాతం పూర్తయ్యాయని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శనివారం కరకట్ట ప్రాంతంలోని గోదావరి ఒడ్డున విడిది గృహాలు, గిరిజన వంటకాలు, గిరిజన

మిగతా 2లో...



## వామనావతారంలో రామయ్య దర్శనం..





(మొదటి పేజీ తరువాయి...)

శ్రీరామనామస్మరణచేశారు. ఊరేగింపులో మహిళా భక్తులు కోలాటంతో ఆకట్టుకున్నారు. అనంతరం తిరువీధి సేవ జరిపారు.

### నేడు పరుశురామావతారం

వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా స్వామివారు ఆదివారం పరుశురామావతారం లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీ మహావిష్ణువు జమదగ్ని అనే మహర్షికి కొడుకుగా జన్మించి పరశురాముడు (భార్గవరాముడు) అని పిలవబడుతూ దుష్టులైన కార్తవీర్యార్జునుని, దుర్మార్గులైన రాజులను ఇరవై ఒక్క సార్లు దండెత్తి సంహరించి ధర్మాన్ని స్థాపించాడు. శుక్రగ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శించటం వల్ల శుభపలితాలను పొందుతారని ప్రతీతి.

## పర్యాటకుల తాత్కాలిక విడిది గృహాల పనులు 90 శాతం పూర్తి





(మొదటి పేజీ తరువాయి...)

కళాఖండాలకు సంబంధించిన స్టాల్స్, పర్యాటకులు విహరించే బోట్ షికారుకు సంబంధించిన పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులు విడిది గృహాల్లో ప్రశాంతంగా సేద తీరేందుకు, తెప్పలపై విహరించేందుకు బోటు సౌకర్యం, బస చేసిన వారికి డైనింగ్ హాల్ ఏర్పాట్లు విడిదిచేసే ప్రాంతమంతా విద్యుత్ కాంతులు వెదజల్లేలా సోలార్ విద్యుత్ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, చుట్టూ ఉన్న గోదావరి అందాలు సెల్ఫీ ద్వారా ఫోటోలు తీసుకోవడానికి సెల్ఫీ పాయింట్ సైతం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కల్చరల్ ప్రోగామ్స్ గోదావరి పక్కనే ఏర్పాటు చేసిన స్టేజీ నుంచి పట్టణ మొత్తం వినిపించేలా సౌండ్ సిస్టమ్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన 10శాతం పనులను కూడా ముక్కోటికి ముందుగానే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వరరావు, దేవస్థానం ఈఈ రవీందర్, పంచాయతీ ఈవో శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు విస్తరింపచేయాలి

### గిరిజన వంటకాలను పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

*భద్రాచలం, జనవరి 4 (ప్రజాజ్యోతి):*



మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారవ్యవహారాలు ప్రపంచ దేశాలకు విస్తరింపచేయాలని దీనికి గిరిజన మహిళలతో పాటు వివిధ గ్రూపుల మహిళల సహకారం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం ఐటీడీఏ వైటీసీలో డీఆర్డీఏ, ఎంఎస్ఎంఈ సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలు తయారుచేసిన వివిధ రకాల ఆహార పదార్థాలు, గృహోపకరణాలు, ఔషధ గుణాలు కలిగిన పదార్థాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారవ్యవహారాలు ప్రపంచదేశాలకు తెలిసేలా ప్రత్యేకంగా రివర్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యాటలకు మన సంస్కృతిని తెలియచేసి గిరిజన సాంప్రదాయం పట్ల గౌరవం కలిగేలా చూడాలన్నారు. రివర్ ఫెస్టివల్ లో భాగంగా గోదావరి ఒడ్డున స్టాల్స్ ఏర్పాటు చేసిన మహిళలు ఇక్కడ నేర్చుకున్న డిజైనింగ్ ప్యాకింగ్ తప్పనిసరిగా అమ్మకాలు జరిపే వస్తువులకు ప్యాకింగ్ చేసి విక్రయించాలన్నారు. గిరిజన మహిళలు కల్తీలేని ఆహారపదార్థాలతో తినుబండారాలు తయారు చేసి విక్రయించి జీవనోపాధి పొందాలన్నారు. అనంతరం హైదరాబాద్ నుంచి వచ్చిన ప్యాకింగ్ డిజైనర్లు మహిళలకు కరక్కాయల పొడితో టీ తయారుచేయడం, జొన్న రవ్వ, రాగిరవ్వ, మరమరాలతో వాటిపై గ్రూపు పేర్లు ఏ విధంగా పెట్టాలో మహిళలకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో విద్యాచందన, డీఎంజీసీ సమ్మయ్య, జేడీఎం హరికృష్ణ, ప్యాకింగ్ డిజైనర్లు కీర్తన, కల్పన, అనురాధ, భవిత సెల్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ఎన్టీయూసీ కృషి ఫలితమే క్యాజువల్ లీవ్స్ మంజూరు

*కొత్తగూడెం సింగరేణి / జనవరి 4, (ప్రజాజ్యోతి):*



నూతనంగా రిక్రూట్ అయిన జూనియర్ అసిస్టెంట్ లకు 2023 సంవత్సరాలకు గాను 11 క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయటం కోసం కృషి చేసిన ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు జూనియర్ అసిస్టెంట్స్ కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ సాగర్ ఆధ్వర్యంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి లో నోటిఫికేషన్ 02/2022 ద్వారా రిక్రూట్ కాబడిన 176 జూనియర్ అసిస్టెంట్ లు డిసెంబర్ 18, 2023 న విధులలో చేరితే కొన్ని కారణాల వల్ల వారి విధి నిర్వహణ తాత్కాలికంగా ఆపి మరల వారిని 05 ఫెబ్రవరి 2024 విధులను పునఃప్రారంభించ గా వీరికి 15 సిక్ లీవ్లు అదే నెలలో జమ కాగా వారికి రావాల్సిన 11 సీఎల్ జమకాలేదు ఇట్టి విషయం తెలిసిన వెంటనే యాజమాన్యంతో మాట్లాడి వారికి రావాల్సిన 11 సీఎల్ లను ఇప్పించడం జరిగిందన్నారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్స్ INTUC సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, డైరెక్టర్ పా వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం శాలెం రాజు, జిఎం పర్సనల్ కవిత నాయుడు, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ , ఏరియా పర్సనల్ సిబ్బందికి ప్రతి ఒక్కరికి, కొత్తగూడెం ఏరియా లో ఉన్నటువంటి జూనియర్ అసిస్టెన్స్, జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ సాగర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్& బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యా శాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాలకంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలులేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని, నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ.. జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించరు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడుతూ.. జిల్లాలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే రహదారులను గుర్తించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల రహదారుల వెంట అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు మరియు ప్రజలకు రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పనుల్లో నాణ్యతకు తిలోదకాలు

**–రాజకీయ ఒత్తిళ్లతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అదికారులు**

**–బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 04 (ప్రజాజ్యోతి):*

పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీల్లో జరుగుతున్న పనుల్లో నాణ్యతను పాటించడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ఆరోపించారు.శనివారం పార్టీ పట్టణ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల మున్సిపాలిటీల్లో నిర్వహిస్తున్న టెండర్లలో కాంట్రాక్టర్లు 30 శాతానికి పైగా లేసులు వేసి పనులు దక్కించుకుంటూ..పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదనిగతంలోరోడ్లువేస్తే 5సంవత్సరాలకుపైగామంచిగావుండేవనికానీఇటీవల నిర్మిస్తున్న రోడ్లు 6నెలలు కూడా గడవక ముందే రోడ్ల పైన లేయర్ కొట్టుకుపోయి కంకర కనిపిస్తుస్తుందని అయినా అదికారులు రాజకీయ నాయకులఒత్తిళ్లతో,మామూళ్లకుఅలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. క్వాలిటీ కంట్రోల్ వారు కూడా సరైన పద్ధతిలో రిపోర్ట్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ఏ నాయకుడు గెలిచినా వారు చెప్పిన వారికి పనులు కట్టబెట్టడం మరియు ప్రతీ వానికి పర్సంటేజ్ ఫిక్స్ చేసి కాంట్రాక్టర్ల దగ్గర వసూళ్ళు మామూలైపోయిందనివిమర్శించారు. పాల్వంచలో కొన్ని ఏళ్లుగా పాలక పక్షం లేకపోవడంతో ప్రశ్నించే తత్వం కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు, వినుకొండ రంజిత్, తాటిపాముల హరికృష్ణ, ధనుంజయ్,పూనెం మురళి తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్య ఉపాధ్యాయుడి పై కొరడా జళిపించిన ఎమ్మెల్యే...

*దమ్మపేట, జనవరి04(ప్రజాజ్యోతి)*



మండలపరిధిలోనిమారుమూలగిరిజనపంచాయితీఅయినపూసుకుంటలోఅశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కొండరెడ్ల వ్యవసాయ ప్రగతి కోసం భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ ఎస్డీ ఎఫ్ పథకంలో భాగంగా ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన బోరు బావులను జారే ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజన రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం అందజేస్తున్న ఈ పథకాల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించకుండా ,పూర్తిస్థాయి లో వినియోగించుకోని అభివృద్ధి సాధించాలని జారే ఆకాంక్షించారు. నూతన సంవత్సర ప్రణాళికలో భాగంగా ఈ ఏడాది చివరికల్లా పూసుకుంట,కటుకూరు గ్రామాల ప్రజలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. అనంతరం గ్రామస్థుల అభ్యర్ధనమేరకు ఆకస్మికంగా కటుకూరు గ్రామంలోని పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడి సమస్యల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానిక ఉపాధ్యాయుడి తీరు పై జారే తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడి నిర్లక్ష్య ధోరణి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్,సహకార సంఘం చైర్మన్ ఎల్లిన రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్,యువజన అధ్యక్షులు కాకా రమేష్,సీనియర్ నాయకులు శ్రీరాముల ప్రసాద్,మడకం రాజేష్,కొర్సా శ్రీను తధితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బీసీల పక్షపాతి

*ఇల్లందు, జనవరి 4, ప్రజాజ్యోతి:*





కాంగ్రెస్పార్టీ బీసీల పక్షపాతి అని సీనియర్ కాంగ్రెస్నాయకుడు,బీసీసంఘం రాష్ట్ర నాయకుడు అక్కిరాజు గణేష్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల కొరకు మాట్లాడే హక్కు, బీసీలపై సానుభూతి చూపెట్టడం కాంగ్రెస్ పార్టీకి తప్పమరేపార్టీకిలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మాజీ ప్రధానిలు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, యుపిఏ అగ్రనేత సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బీసీ కులాల చెందిన అభ్యర్థులను టిపిసిసి అధ్యక్షులుగా నియమించడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా ప్రస్తుత టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం బీసీ కూలానికి చెందిన వారేనని గుర్తు చేశారు.

## "ఆల్ ఇండియా డిమాండ్ డే" ను జయప్రదం చెయ్యండి

**సిపిఐఎంఎల్ మాస్ లైన్ పిలుపు..**



*దమ్మపేట, జనవరి04 (ప్రజాజ్యోతి)*

అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ స్థాయి సమావేశం మండల కేంద్రంలోని ఎంఎల్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగింది.సిపిఐ ఎంఎల్ పార్టీ మండల కార్యదర్శి పండూరి వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ రావు లు ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ క్రమంలో వారు మాట్లాడుతూ సామాన్య రైతు కూలీలు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కార డిమాండ్ లను ప్రచారంలోకి తీసుకు రావడానికి అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతియెటా జనవరి 9వ తారీఖున ఆల్ ఇండియా డిమాండ్ డేను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిమాండ్ డే గోడ పత్రికలను ఆవిష్కరించి,ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము,ఏఐయూకేఎస్ డివిజన్ కార్యదర్శి నకిరగంటి నాగేశ్వరరావు, యర్రగొర్ల రామారావు, కంగాల వెంకటేష్ తధితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ లో సింగరేణి పాఠశాల విద్యార్థి ప్రతిభ



*ఇల్లందు, జనవరి 4, ప్రజాజ్యోతి:*

ఆర్బివిపి సోనిపట్ హరియణ రాష్ట్రంలో డిసెంబర్ 26 నుండి 31 వరకు జాతీయ స్పోర్ట్స్ యూనివర్సిటీ రాయ్ ఆవరణంలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ లో ఇల్లందు సింగరేణి పాఠశాల విద్యార్థి వరుణ్ కోమల్ ప్రతిభ కనబరిచాడు. శనివారం జియం వీసం కృష్ణయ్య ఆ విద్యార్థిని, అటల్ థింకర్ లాబ్ ఇంచార్జ్, గైడ్ టీచర్ ఎం. విష్ణు ప్రియ, జాతీయ సైన్స్ ప్రదర్శన క్యాంపు ఎస్కార్ట్ ఏ. శ్రీనివాస రావులను అభినందించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల విద్యార్థి టి.వరుణ్ కోమల్, గైడ్ టీచర్ విష్ణు ప్రియ ఆధ్వర్యంలో స్మార్ట్ అగ్రికల్చర్ రోబోతో విత్తనాలు నాటడం, నేల చదును చేసి నేలకు అవసరమైన ఫెర్టిలైజర్ పిచికారి, నేల తేమ శాతం గుర్తించి నీటి సాగుబడి తెలుసుకోవడం కోసం యంత్రము మూడు వ్యవసాయ పద్ధతులను ఉపయోగించుకోవటానికి నూతన వ్యవసాయ పద్ధతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం తో ఉపయోగపడే వ్యవసాయ ఉత్పత్తికి అవసరమైన సాంకేతిక టెక్నాలజీని రూపొందించి ఆవిష్కరించడం జరిగిందన్నారు. జిల్లా, రాష్ట్ర, దేశస్థాయిలో జరిగిన జాతీయ స్థాయికి జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతి రాజు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఇల్లందు సింగరేణి పాఠశాల ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఈ ప్రదర్శనలో ప్రశంస పత్రం, నూతన బాల శాస్త్రవేత్తగా సైన్స్ ఎగ్జిబిషన్ ట్రోఫీ అవార్డుతో సర్టిఫికేట్ ట్రాక్ షూట్ వాటర్ ప్లాస్కో బహుమతులు పొందడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జివి. మోహన్ రావు, ప్రధానోపాధ్యాయులు బొల్లిపో శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాసరావు, ప్రాజెక్టు గైడ్ టీచర్ విష్ణు ప్రియ, కో గైడ్ టీచర్ ధనలక్ష్మి, ఎస్కార్ట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మద్దిశెట్టి వెంకటేశ్వరరావుకు అరుదైన గౌరవం

**సర్టిఫికెట్ తో పాటు గోల్డ్ మెడల్ ప్రధానం**



*జూలూరుపాడు,జనవరి 4 (ప్రజా జ్యోతి)*

మండలపరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన మండల ఎడ్యుకేషన్ విశ్రాంతఅధికారి మద్దిశెట్టి వెంకటేశ్వరరావు సత్కారాలు వరిస్తున్నాయి ఈ క్రమంలోమద్దిశెట్టి వెంకటేశ్వరరావుకు మరో డాక్టర్ అవార్డు 24 12 2024 ఆదివారం మధ్యాహ్నం హైదరాబాదులో జరిగిన సన్మాన సభలో అవార్డు ప్రధాని జిల్లా ప్రాంతీయం భాస్కర్ థియేటర్ జరిగిన సన్మాన సభలో మద్దిశెట్టి వెంకటేశ్వరరావుకు అమెరికా గవర్నమెంట్ డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ వారు డాక్టర్ ఎమోస్ జేమ్స్ పిహెచ్డి చాన్స్లర్ డిఐవియు ఇండియన్ మరియు డాక్టర్ కే పాల్ శామ్యూల్ పిహెచ్డి చైర్మన్ డిఎయుఎస్ఏ డాక్టర్ కింగ్ ది మెయిన్ వైస్ ప్రెసిడెంట్ గారు డిఏయూ ఇంగ్లాండ్ గారు డాక్టర్ సిరీస్ పిహెచ్ ఆఫ్రికా వారు డాక్టర్ సర్టిఫికెట్ తో పాటు గోల్డ్ మెడల్ మెమెంటో తో డాక్టర్ గారిని ఘనంగా సత్కరించారు ఈ సన్మాన సభలో ప్రముఖ శని నేను మాత రామకృష్ణ గౌడ్ గారు ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్ గారు సినీ నటుడు శశి గారు ముంతాజ్ గారు కిరణ్ గారు రుద్రా స్టూడియో శ్రీనివాస్ గారు హలో ప్రసాద్ గారు మెగా ఎంటర్ప్రైజెస్ అభినేత్రి శిరీషరెడ్డి గారు మరియు సినిమానట్లు పాల్గొన్నారు విద్యా రంగంలో ఉపాధ్యాయుని పాత్ర అనే అంశంపై డాక్టర్ లభించినందుకు నాకు చాలా ఆనందంగా ఉందదని డాక్టర్ వెంకటేష్ గారు పత్రికలకు తెలియజేశారు డాక్టర్ ఎమోస్ జేమ్స్ గారు పిహెచ్డి క్యాన్సిలర్ డి ఏ యు ఇండియా వారు సార్ ని ప్రత్యేకంగా అభినందించారు.

## కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫ్లెక్సీ ఆవిష్కరణ



**దమ్మపేట, జనవరి 04 (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని గండుగులపల్లి లోగల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చే విద్యాసంవత్సరం ప్రభుత్వ గురుకులాల్లో ఇంగ్లీష్ మీడియం విద్యను 5వ తరగతి నుంచి అభ్యసించడానికి ముందుగా నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ గోడపత్రికలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

## హెల్మెట్ ధరించి వాహనం నడపాలి



**ఇల్లందు, జనవరి 4, ప్రజాజ్యోతి:**

ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రభాను సూచించారు. శనివారం జనవరి 1 నుంచి 31 వరకు రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు కొత్త బస్టాండ్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటో డ్రైవర్లు అతివేగంగా, అజాగ్రత్తగా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలని, ఆటోలకు ఆర్సీ బుక్, ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయవద్దన్నారు. హెల్మెట్ లేకపోవడం వల్ల ఏమైనా ప్రమాదాలు జరిగితే ప్రాణ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు సందీప్ కుమార్, నాగుల్ మీరా పఠాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం



**టేకులపల్లి, జనవరి 04, ప్రజాజ్యోతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు శని వారం సాయంత్రం టేకులపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణం నందు ఎస్సై పోగుల సురేష్ ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడంతో అనేకమంది ద్విచక్రవాహనదారులు ప్రమాదాలు జరిగినప్పుడు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలకు హెల్మెట్ లేకపోవడమే ఇందుకు కారణమని ఆయన తెలిపారు. హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా ఈ నిబంధనలు పాటించాలని అన్నారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు. ఇప్పటివరకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నప్పుడు తలపై హెల్మెట్ ఉన్నా లేకున్నా చూసి చూడనట్టుగా వ్యవహరించిన పోలీసులు ఇకపై కఠినంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. అలాగే తనిఖీల సమయంలో హెల్మెట్ ధరించకుండా పట్టుబడిన ప్రతి వాహనదారుడికి జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రమణ, నరేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం.. మౌలిక సదుపాయాలు అందించడమే మా బాధ్యత

**–రాష్ట్ర అటవీ కార్పోరేషన్ సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య**

**భద్రాచలం, జనవరి 4 (ప్రజాజ్యోతి):**



పాఠశాలలు, వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాలు అందించే మా ప్రభుత్వ బాధ్యత అని రాష్ట్ర అటవీ కార్పోరేషన్ సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. శనివారం పట్టణంలోని మహాత్మజ్యోతి రావు పూలే ,బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను, ఆవరణను, వంటశాల, స్టోర్ రూమ్ , వాష్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాల భవనంలో విద్యార్థులు ప్రశాంతంగా చదువుకునే వాతావరణాన్ని కల్పించడానికి పలు సూచనలు చేశారు. విద్యార్థులు చన్నీళ్లతో స్నానం చేయాల్సి వస్తుందని అధ్యాపకులు ఆయన దృష్టికి తీసుకురాగా త్వరలోనే సోలార్ హీటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. త్వరలో భద్రాచలం నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు కాబోతుందని తెలిపారు. ఆయన వెంట పాఠశాల అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది. మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ పరిమి శ్రీనివాసరావు ,సీనియర్ నాయకులు తమ్మళ్ల వెంకటేశ్వరరావు ,అడబాల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## మేకింగ్ డిజైనర్లతో గిరిజన మహిళలకు సూచనలు ఇప్పించిన ప్రాజెక్ట్ అధికారి



**భద్రాచలం, జనవరి 4 (ప్రజాజ్యోతి):**

ముక్కోటి ఏర్పాట్లలో భాగంగా గిరిజన ఆచార వ్యవహారాలకు సంబంధించి కల్చరల్ ప్రోగ్రామ్ తో పాటు గిరిజనుల సాంప్రదాయమైన వంటకాలు, కళాఖండాలు పర్యాటకులకు ఆకర్షించేలా డిజైనింగ్ చేసే ప్రత్యేక మైన స్టాల్స్ లో అమర్చి అమ్మకాలు జరిపేలా మేకింగ్ డిజైనర్ల ద్వారా మహిళలకు ఐటీడీఏ పీవో రాహుల్ పలు సూచనలు చేశారు. శనివారం మేకింగ్ డిజైనర్లతో కలిసి వైటీసీలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో మహిళలు తయారుచేసిన అలంకరణ వస్తువులు, తినుబండారాలకు సంబంధించి పదార్థాలు, ఔషధ మొక్కలు పరిశీలించి పలు మెళకువలతో మార్కెటింగ్ సౌకర్యం ఎలా చేసుకోవాలో నేర్పించాలన్నారు. ప్లాస్టిక్ అనేది ఏ వస్తువుపై వాడకూడదని, పేపర్ ప్యాకింగ్ డిజైన్ మాత్రమే ఉండాలన్నారు. గిరిజన వంటకాలు, ఆహార పదార్థాలు తదితర వస్తువులు పర్యాటకులను ఆకర్షించేలా డిజైన్ ప్యాకింగ్ ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో డీఆర్డీవో విద్యాచందన, డీఎం జీసీసీ సమ్మయ్య, డీఎం హరి కృష్ణ, ఏసీఎంలు నాగార్జున, హేమంతిని, ప్యాకింగ్, మార్కెటింగ్ డిజైనర్లు కీర్తన, కల్పన, అనురాధ, వివిధ మండలాల మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కతో సీఆర్టీ ఉపాధ్యాయుల చర్చలు సఫలం

**–సమ్మె విరమించిన ఉపాధ్యాయులు**



**భద్రాచలం, జనవరి 4 (ప్రజాజ్యోతి):**

గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు గత 15 రోజులుగా చేస్తున్న సమ్మెను శనివారం ఎట్టకేలకు విరమించారు. శుక్రవారం రాత్రి రాష్ట్ర పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి, శిశుసంక్షేమశాఖా మంత్రి ధనసరి సీతక్కతో రాష్ట్ర నాయకులు జరిపిన చర్చలు సఫలం కావడంతో ఈ సమ్మెను విరమించినట్లు జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవికుమార్ లు తెలిపారు. ప్రతినెలా 5వ తేదీలోగా వేతనాలు, మహిళా టీచర్లకు 180 రోజుల ప్రసూతి సెలవులు, డెత్ బెనిఫిట్ మంజూరుకు మంత్రి హామీ ఇచ్చారని, సీఆర్టీలకొనసాగింపు దస్త్రంపై ఇప్పటికే సీఎం సంతకం చేశారని త్వరలోనే ఆదేశాలు జారీచేస్తామని మంత్రి తెలపడంతో ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో పీవో రాహుల్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. శనివారం నుంచి విధుల్లో చేరుతున్నట్లు ఈ సందర్భంగా సీఆర్ ఉపాధ్యాయుల సంఘ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజేష్, రవి, వీరన్న, భూక్యా కోటయ్య, సురేష్, సక్రు సరస్వతి, రూప, నిర్మల, కమల, జ్యోతి, వెంకట్, పాంచాలి, నిర్మల, సునీత, వెంకటరమణ, బుచ్చయ్య, నర్సింహారావు, నాగేశ్వరరావు, రమేష్, బాబు సింగ్, నరేష్, జ్యోతి, సుజాత, వెంకటరమణ, కాంట్రాక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాల్వంచలో భారీ చోరీ

**–రూ. 30లక్షలు విలువ చేసే సిగరెట్ కాటన్లను అపహరించుకుపోయిన దొంగలు**

**కొత్తగూడెం, కలెక్టరేట్, జనవరి 4 (ప్రజాజ్యోతి):**

పాల్వంచ పట్టణంలోని టిటిడి కళ్యాణమండపం రోడ్లో గల ఐటిసి డిస్ట్రిబ్యూటర్స్ డిఎంఆర్ ఎంటర్ప్రైజెస్లో భారీ చోరీ జరిగిన సంఘటన శనివరం వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన వివరలు పోలీసులు, షాపు యజమాని పవన్ మనియార్ తెలిపిన ప్రకారం ఈవిధంగా ఉన్నాయి. శుక్రవారం రోజుమాదిరిగా తన షాపును మూసివేసి ఇంటికి వెల్లగా, శనివారం ఉదయం షాపు యజమాని షాపు వద్దకు రాగానే షెటర్ తాళాలు పగులగొట్టివున్నాయి. దీంతో షాపు యజమాని పట్టణ పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ సుమన్, రాఘవయ్యలు తన సిబ్బందితో ఎంటర్ ప్రైజెస్ వద్దకు చేరుకొని చోరీ జరిగిన సంఘటనను పరిశీలించారు. అదేవిధంగా డాగ్ స్క్వాడ్ను కూడా రప్పించి తనిఖీ చేయించారు. షాపులో సిసి కెమెరాలు ఉన్నప్పటికీ గుర్తుల తెలియని వ్యక్తులు సిసి కెమెరా వైర్లను కట్చేసి షాపులోకి ప్రవే




శించి రూ.30లక్షలు విలువ చేసే సిగరెట్ కాటన్ బ్యాగులను అపహరించుకుపోయినట్లు షాపు యజమాని గుర్తించి పట్టణ పోలీసులకు తెలిపారు. దీంతో షాపు యజమాని మనియార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు నెహ్రూ కప్ ఫైనల్స్

## ఫైనల్స్ కి చేరిన కే ఎన్ ఆర్ లెవెన్,డార్క్ లెవెన్ జట్లు

*భద్రాచలం టౌన్, జనవరి 4(ప్రజాజ్యోతి )*

భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతి దేవి జ్ఞాపకార్థం, తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నడుస్తున్న 29 వ నెహ్రూ కప్ ప్రైజ్ మనీ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ మ్యాచ్ జరుగుతుంది అని నెహ్రూ కప్ ఫౌండర్ తోట మల్ల వెంకట బాలయోగి తెలిపారు .శనివారం జరిగిన పోటీలలో డార్క్ లెవెన్, కొత్తగూడెం జట్టు, కే ఎన్ ఆర్, భద్రాచలం జట్టు ఫైనల్ కు చేరుకున్నాయి. శనివారం ఉదయం జరిగిన మ్యాచ్ లో ముందుగా టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన భద్రాద్రి స్పోర్ట్స్ జట్టు నిర్ణీత 20ఓవర్లలో 8 వికెట్లకు 168 పరుగులు సాధించారు. ఈ జట్టులోని రోలెక్స్ 64 పరుగులు,నాగేంద్ర గౌడ్ 23 పరుగులు చేశారు. 169 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కే ఎన్ ఆర్ భద్రాచలం జట్టు 19.5 ఓవర్లలో 169 పరుగులు సాధించి విజయం సాధించి ఫైనల్ లో అడుగు పెట్టారు. ఈ జట్టులోని ప్రతీక్ 54 పరుగులు, వినయ్ గౌడ్ 46 పరుగులు, చాంద్ పాషా 22 పరుగులు సాధించారు. ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా వినయ్ గౌడ్ కు ఐటిసి పిఎస్ పిడి యూనియన్ నాయకులు సాని కొమ్ము శంకర్ రెడ్డి, పర్యావరణ ప్రేమికులు గోళ్ళ భూపతిరావు, నెహ్రూ కప్ గౌరవ సలహాదారులు ఎస్.కె అజీమ్ లు అందించారు. మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో వైఎంసిసి ఇల్లందు జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేశారు. నిర్ణీత 20 ఓవర్లలో 143 పరుగుల స్కోర్ సాధించారు. 144 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన డార్క్ లెవెన్ కొత్తగూడెం జట్టు ఒక బంతి మిగిలి ఉండగా 144 పరుగులు సాధించి విజయం సాధించారు. డార్క్ లెవెన్ జట్టులోని పైడిపల్లి శ్రీనివాస్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి, భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ రామకృష్ణ, ప్రముఖ కాంట్రాక్టర్ బిలిపిల్లి రంగారెడ్డి, ప్రభుత్వ అవార్డు గ్రహీత ఉపాధ్యాయులు, కవి తోటమల్ల వెంకట సురేష్ బాబులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ ఫౌండర్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్.కె సలీం, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఉదయ్, రమేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## జీసీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం




*భద్రాచలం టౌన్, జనవరి 4 (ప్రజాజ్యోతి )*

2024అక్టోబర్లో జరిగిన జీసీసీ సివిల్ సప్లై రేట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం నాల్గవ రోజుకు చేరింది. ఈ సమ్మెకు పట్టణంలోని ప్రముఖ వ్యాపారి పల్లంటి దేశప్ప మద్దతు పలికి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీఐటీయూ పట్టణ నాయకులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై, జీసీసీ హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతి రేట్ల విషయమై గత మూడు నెలల క్రితం అన్ని కార్మిక సంఘాల సమక్షంలో సివిల్ సప్లై కమీషనర్, అధికారులు చర్చలు జరిపి పాత రేట్ల కంటే అదనంగా మూడు రూపాయల దిగుమతి, ఎగుమతి రేట్లు పెంచడం జరిగిందని, పెంచిన రేట్లను జనవరి నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గడ్డం స్వామి, నకిరికంటి నాగరాజు, జీసీసీ కార్మికులు ప్రసాద్, శేషు, లోకేష్, ముత్తయ్య, రామారావు, పాండు, మోహన్, వీర్రాజు, శ్రీనులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర కీలకం

**–ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం క్యాలెండర్ ఆవిష్కరణ**

**–ఆవిష్కరించిన డా. తెల్లం వెంకట్రావు, పొదెం వీరయ్య**

*భద్రాచలం, జనవరి 4, (ప్రజాజ్యోతి ):*

సమాజాభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర కీలకమని భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యలు ఉద్ఘాటించారు. శనివారం ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...సమాజంలో జరగుతున్న అక్రమాలను వెలుగులోకి తీసుకుని వస్తూ సమస్యల పరిష్కారానికై, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియపరుస్తూ ,ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండి సమస్యలను పరిస్కారం కోసం కృషి చేయడానికి అలుపెరగని పోరాటం చేసేది జర్నలిస్టులేనని కొనియాడారు. అటువంటి జర్నలిస్టులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, డబుల్ బెడ్ రూంలు, తదితర సంక్షేమ పథకాలు వచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 2025 ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం క్యాలెండర్ ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని, ఈ సంవత్సరంలో జర్నలిస్టులందరూ సుఖసంతోషాలతో ఉంటూ ప్రజల సమస్య పరిష్కారానికి మరింత కృషి చేసి వారి మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు బీ.వీ. రమణారెడ్డి, ఉపాధ్యక్షులు సోముల గిరిప్రసాద్, కోశాధికారి వై.దుర్గాప్రసాదొడ్డి, కార్యవర్గ సభ్యులు యర్రంశెట్టి కృష్ణ, విజ్జిగిరి రాజా కిరణ్, సొల్లేటి శ్రీశ్రీ, భూక్య రంజిత్, ఎలక్ట్రానిక్ మీడియా కిరణ్ , అఖిల్ , ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ ఈఈగా చంద్రశేఖర్ బాధ్యతల స్వీకరణ

*భద్రాచలం, జనవరి 4 (ప్రజాజ్యోతి ):*



భద్రాచలం ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈగా వై.చంద్రశేఖర్ శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ లోని చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో డీఈగా విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు భద్రాచలం ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ ఈఈగా ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. 1984లో పాల్వంచలో పర్యవేక్షకునిగా చేరి, 1989లో ఎస్సీగా పదోన్నతి పొంది ఉట్నూరు ఐటీడీఏ కార్యాలయంలో పనిచేసినట్లు తెలిపారు. 1991 నుంచి 2009 వరకు వరంగల్, భద్రాచలం, ఏటూరు నాగారం డివిజన్లో పనిచేసి 2014లో పదోన్నతిపై హైదరాబాద్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో పనిచేస్తూ తాజాగా ఇక్కడకు బదిలీపై వచ్చినట్లు పేర్కొన్నారు. బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ కు ఇంజనీరింగ్ విభాగం డీఈ, ఏఈలు, సిబ్బంది, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## రాజకీయ అవకాశాల కొరకు బిఎస్పీ లో చేరండి.

**–తడికల శివకుమార్ బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్.**




*భద్రాచలం టౌన్, జనవరి 4(ప్రజాజ్యోతి )*

రాజకీయ అధికారంలో వాటా కొరకు,జనభాకు తగినంత రాజకీయ అవకాశాల కొరకు, బహుజన్ సమాజ్ పార్టీలో చేరండని పార్టీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు శనివారం నియోజక వర్గ కార్యాలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సి,ఎస్టి,బిసి,మత మైనారిటీ ప్రజలు జనాభాకు తగినంత రాజకీయ అవకశాలు ఇతర మనువాద పార్టీలు ఇవ్వవని,సామాజికంగా ,ఆర్థికంగా,వెనుక బాటుకు బహుజన వర్గాలు ఉండటానికి గల కారణం జనాభాకు తగినంతగా రాజకీయ అవకాశాలు లేకపోవడమేనని అన్నారు .అందుకె రాజకీయ అవకాశాలు తద్వారా సామాజిక గౌరవం ,ఆర్థిక విముక్తి కల్పించేందుకు బహుజన్ సమాజ్ పార్టీ ఏర్పడిందని. బహుజన ప్రజలందరూ బహుజన్ సామాజ్ పార్టీ చేస్తున్న రాజకీయ ఉద్యమంలో బాగస్వాములు అయ్యేందుకు ముందుకు రావాలని కోరారు. .ఈ సంధర్భంగా దుమ్మగూడెం మండలం రేగుబల్లి గ్రామానికి చెందిన కొండా ప్రవీణ్ ను బిఎస్పీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు.అనంతరం భద్రాచలం నియోజక వర్గ అద్యక్షులు కొండా చరణ్,కొండా ప్రవీణ్ కి దుమ్మగూడం మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్,నియోజకవర్గ మహిళా నాయకురాలు గుర్రాల దుర్గా భవాని తదితర బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## ఏ యస్ పి ని మర్యాదపూర్వకంగా కలసిన టిఎన్జీవోస్




*భద్రాచలం టౌన్, జనవరి 4(ప్రజాజ్యోతి )*

నూతనంగా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ భద్రాచలం నందు పదవి బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ ని టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డేక్కా నరసింహారావు, జనరల్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎందరో భద్రాచలం నందు ప్రాథమికంగా ఉద్యోగం పొంది నేడు కేంద్ర స్థాయిలో మహోన్నతమైన అధికారులుగా తమ అధికారాలను నిర్వహిస్తున్నారని, భద్రాచలం రాముల వారి సన్నిధిలో ఉద్యోగం చేయటం పూర్వజన్మ సుకృతం అని తెలియజేశారు, ఈ సందర్భంగా ఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగం చేయటం తన అదృష్టంగా భావిస్తున్నానని, అటు ప్రజలకి ఇటు ఉద్యోగస్తులకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు కాపాడతానని తెలుపుతూ టిఎన్జీవోస్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు అపర్ణ నాలుగ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా బాలకృష్ణ వెంకటరమణ అంజిబాబు హరి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు అండగా ఐఎన్టీయూసీ:



*టేకులపల్లి, జనవరి 04, ప్రజాజ్యోతి :*

ఇల్లందు ఏరియా కోయగూడెం ఉపరితల గనిలో ఫిట్ సెక్రటరీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జై.వెంకటేశ్వర్లు, బ్రాంచ్ సెక్రటరీ నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు ప్రతి విషయంలో ఐఎన్టీయూ అండగా ఉంటుందని వారు అన్నారు. కార్మికులకు ఎన్నికల టైంలో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడానికి అనునిత్యం కార్మికుల పక్షాన నిలిచే సాధిస్తామని వారు అన్నారు. కార్మిక కష్టాల్లోనూ, నష్టాల్లోనూ అండగా ఉంటామని వారు తెలిపారు. మీ పని టైములలో ఏటువంటి ఒత్తిడిలకు గురైన చక్కబెట్టే విధముగా మా వంతు ప్రయత్నం నేను చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ గోచికొండ సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ యస్ లో రహదారి భద్రతా వారోత్సవాలు



**భద్రాచలం, జనవరి 4 (ప్రజాజ్యోతి ):**

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం తోటమళ్ల రమ ఆధ్వర్యంలో శనివారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య హాజరై విద్యార్థినులకు రోడ్డు ప్రయాణ భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డుప్రమాదం ఎలా జరుగుతుంది...కారణాలు, ప్రమాదాల్లో రకాలు, సిగ్నల్ లైట్లు పనిచేసే విధానం, సైన్ బోర్డుల్లో రకాలు, ఉపయోగాలు, మానవ తప్పిదాలపై వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, సెల్ ఫోన్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, అతివేగంతో వెళ్లడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటాయని, యువత చెడు వ్యసనాలకు గురికావద్దని, రోడ్డు భద్రత అందరి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులో జిల్లాకి బాలికలు ఎంపిక



**టేకులపల్లి, జనవరి 04, ప్రజాజ్యోతి**

టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్టీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్లో జిల్లా స్థాయికి పలువురు విద్యార్థులు ఎంపికైనారు. మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఒలంపియడ్, వక్తృత్వ పోటీలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో ప్రధమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన తేజస్వి, హర్షిత, నజీబా వీరిని ఎంఈవో జగన్, హెచ్ఎం మెరుగు శ్రీ నివాస్, ఇంగ్లీష్ టీచర్స్ రవీందర్, శేషగిరి, ప్రవీణ్ లు అభినందించారు.

## అన్నదానానికి భక్తుల వితరణ..



**భద్రాచలం, జనవరి 4 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో అన్నదానానికి అనంతపురం గుత్తి గ్రామానికి చెందిన భక్తులు గొర్ల రమేష్, మహేశ్వరీ దంపతులు శనివారం రూ.లక్ష విరాళంగా ఆలయ ఉద్యోగులకు వితరణ అందజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**ములకలపల్లి, జనవరి 04, ప్రజాజ్యోతి:**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవతరగతి విద్యనభ్యసిస్తున్న 200 మంది విద్యార్థులకు యూఎస్ఏ చిరాగ్ ఫౌండేషన్ సహకారంతో స్టడీ మెటీరియల్ ను ములకలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి, ఖమ్మం పోలీస్ కమీషనరేట్లో ఎస్సైగా పనిచేస్తున్న పుష్పాల రామారావు చేతులమీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గత మూడేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు వీటిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. అమెరికాకు చెందిన చిరాగ్ ఫౌండేషన్ బాధ్యులు కోపూరు రూప ఈశ్వర్, యడ్లపాటి ఉష గిరి, మోతే దివ్యరామ్, కోవెలమూడి దీప్తి వెంకట్, పకీరు స్వప్నల సహకారంతో ఇతర ప్రాంతాల్లో కూడా 300 గైడ్లు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బండి కొమరయ్య, శెనగపాటి సీతారాములు, మేకల వెంకన్న, పుష్పాల చందర్రావు, పుష్పాల సాయి, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ ముఖేష్ హత్య హేయమైన చర్య

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పోతుగంటి క్రాంతి



**ములకలపల్లి, జనవరి 04, ప్రజాజ్యోతి:**

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన జర్నలిస్ట్ ముఖేష్ హత్య హేయమైన చర్య అని ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పోతుగంటి క్రాంతి అన్నారు. శనివారం తిమ్మంపేటలో ప్రెస్ క్లబ్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముకేశ్ హత్యను ములకలపల్లి ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పోతుగంటి క్రాంతి మాట్లాడుతూ జర్నలిస్టు ముఖేష్ ను కాంట్రాక్టర్ పాశవింగా హత్యచేయడం వెనకాల అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. నిజాలను నిగ్గు తేల్చే యువ జర్నలిస్ట్ ముఖేష్ కు మంచి పేరుంద ని గుర్తు చేశారు. నిజాలను నిర్భయంగా రాయలేని పరిస్థితులు దేశంలో ఉండటం మంచిది కాదని అన్నారు. ఇటీవల దేశంలో జర్నలిస్టులపై దాడులు పెరిగిపోయాయని అభిప్రాయాలను బయట పెట్టే స్వేచ్ఛ లేకుండా పోవడం బాధాకరం అన్నారు. ప్రజా స్వామ్యం ఇలాంటి ఘటనలు జర్నలిస్టుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి భయభ్రాంతులకు గురిచేయడం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దాడుల వెనక ఎలాంటి వ్యక్తులు ఉన్నా బయటకు తీసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పువ్వల శ్రీనివాస్, శేషగిరి, శివప్రసాద్, సురేష్, ఈశ్వరరావు, బషీర్, ఉదయ్, సునీల్, బోస్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

### 14 మందిపై కేసు నమోదు

**ములకలపల్లి, జనవరి 04, ప్రజాజ్యోతి:**

మండలంలో రెండు వేరువేరు చోట్ల నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై ములకలపల్లి పోలీసులు, జిల్లా ట్రాన్స్ ఫోర్స్ సిబ్బంది వేరువేరుగా దాడి చేసి పేకాట ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిమ్మంపేట గ్రామ శివారులో పేకాట అడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ 13000/- ల నగదు, సంఘటన స్థలంలో పేకముక్కలు, రెండు ద్విచక్రవాహనాలు, ఒక ఆటో, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముత్యాలంపాడు శివారులో పేకాట స్థావరం పై జిల్లా ట్రాన్స్ ఫోర్స్ సిబ్బంది దాడి చేసి, ఏడుగురు వ్యక్తులను, ఏడు ద్విచక్ర వాహనాలు రూ. 5900/- ల నగదు ను స్వాధీనం చేసుకొని స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. రెండు స్థావరాలలో పేకాట ఆడుతున్న 14 మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలో ఎవరైనా కోడిపందాలు, పేకాట స్థావరాలు నిర్వహించిన, అసాంఘిక కార్యకలాపాలు సాగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నూతన వాహనాన్ని ప్రారంభించిన -ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, జనవరి 04, ప్రజాజ్యోతి:**



టేకులపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు ఇది గణేష్ మహేంద్ర బొలెరో నూతన వాహనాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. అనంతరం వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం కనకయ్య, భద్రు, అశోక్, మధు, రవి, బోస్, వీరభద్ర, నాగేశ్వరరావు, మహేష్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్షాపరులకు అన్న సంతర్పణ ఎంతో ఘనమైనది



**పాల్వంచ, జనవరి 04(ప్రజా జ్యోతి ):**

నియమ నిష్టలతో అయ్యప్ప మాల ధరించిన దీక్షాపరులకు చేస్తున్న అన్న సంతర్పణ ఎంతో ఘనమైనదని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు, అయ్యప్ప దీక్షా సమయంలో గత రెండు నెలలుగా పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానం కార్యక్రమాన్ని శనివారంతో విరమించారు, శనివారం అన్నదానసత్రంలో అయ్యప్పస్వామికి దేవాలయం పూజారి మాధవన్ నంబూద్రి ప్రత్యేక పూజలు చేశారు, స్వాములతో పాటు భక్తులకు అన్న సంతర్పణ చేశారు, ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అయ్యప్పస్వామి దీక్ష ఎంతో పవిత్రమైనదన్నారు, ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ శాఖమూరి సాయిబాబు, దేవాలయం ట్రస్ట్ కమిటీ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్, కమిటీ సభ్యులు గుడివాడ సత్యం, చారి, చారి, బోగేని శ్రీను, నాగభూషణం, భట్టు మంజుల, పట్టణ ప్రముఖులు కోండం వెంకన్న, అరుణ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బాధితున్ని పరామర్శించిన -ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, జనవరి 04, ప్రజాజ్యోతి:**

మండలంలోని సులానగర్ గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ తన కుమార్తె టెట్ పరీక్ష కు సత్తుపల్లి తిసుకోని వెళ్తుండగా మార్గమధ్యలో తన బైక్ అదుపుతప్పడంతో బైక్ పై నుండి తనతో పాటు తన కుమార్తె కింద పడిపోవడంతో సత్యనారాయణకు కాలు విరిగినది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య కొత్తగూడెంలోని షణ్ముఖ ఆర్థోపెడిక్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితున్ని పరామర్శించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వారికి ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర ధర్మయ్య గౌడ్, బొడ్డు అశోక్ తదితరులు ఉన్నారు.

